శ్రీ నందనా లక్ష్మి

# నాలుగు గల్పికలు

27-7-47

కొడవటిగంటి

## అవ్యాజ ప్రేమ

"జ్ఞానవతిని ప్రేమిస్తున్నానోయ్!" అన్నాడు నా మిత్రుడు.

"ఆవిడ కార్యకర్త!" అన్నాను.

"ప్రేమకటువంటి షరతులు ఉండకూడదు."

"స్వహితుడివి కార్యకర్తను కామించటానికి నీ అంత ధైర్యం ఉంటుందా?"

"ఏం చెయ్యను! ప్రేమకోసం అంతరాత్మను త్యాగం చెయ్యటానికి సిద్ధపడ్డాను. నన్ను దానికి తిరిగి ప్రేమించటం తప్పా?"

"నీలో దానికి ఏం చూస్తుందబ్బా! తప్పా?"

"వెధవ తప్పు!"

"అందచందాలా?"

"[illegible]!"

"గుణ గణాలా?"

"ప్రేమ గుణాతీతం."

"నన్ను ప్రేమించటంవల్ల సంఘం అపకీర్తి పాలు చేస్తే?" "వెధవ సంఘం!"

"ఇన్ని మంచినీళ్ళుకూడా పుట్టకపోతే?"

"వెధవ మంచినీళ్ళు!"

"తిక్కలేని దాపు దొరకనివ్వకపోస్తే?"

"ప్రేమకన్న ప్రాణం ఎక్కువటోయ్?"

"అయితే నేను మరి మాట్లాడను."

"ప్రేమకోసం దానికి త్యాగాలు చెయ్యవచ్చునంటావా?" "తప్పకుండా!"

"మరి దానికి ఎందుకు చెయ్యదోయ్?"

"తన ప్రేమకోసం దానికి త్యాగం చెయ్యక పోతే—" అని ప్రారంభించాను.

"తన ప్రేమకోసం కాదోయ్, నా ప్రేమకోసమోయ్!" అన్నాడు నా మిత్రుడు.

"ఏమిటీ? ఇంతకూ దానికి నిన్ను ప్రేమించటం లేదా?" అన్నాను.

"తన ప్రేమకోసం త్యాగం చేసుకోవటం స్వార్థం కాదుటోయ్?" అన్నాడు నా అమూల్య మిత్రుడు.

## ప్రజాహితుడు

ఫలా జమీందారుగారిని యుద్ధంముందు అమ్మజూపితే కొనేవాళ్ళు లేరు. ఆయనకప్పు రాబడికి రెట్టింపుండేది. అప్పు జమీందారీకి రమారముగా ఉండేది. కాని ఇంతలో దేవుడు పంపినట్టు యుద్ధం వచ్చిపడ్డింది. జమీందారుగారు బాగుపడ్డారు. దాని పుట్టి మునిగినట్టు యుద్ధం కాస్తా అయిపోయింది. జమీందారీలు కూడా పోతాయని ఎవరో ఒక వాదు వేశారు.

జమీందారీ పొలాల్లో అలజడులు బాగుపడ్డాయి. ఆక్రమం చేతుల్లో ఉన్నది కొంతకం చేసుకోవాలని జమీందారుగారికి త్వరగా ఉంటాయి. పోలీసు డిపార్టుమెంటువారు సహాయం వచ్చారు.

ఫలాని ఊరి ప్రజలు జమీందారుమీద యుద్ధం ప్రకటించారని, పోలీసులు వచ్చి శాంతి భద్రతలు నెలకొల్పారని, చచ్చిన రైతుల సంఖ్య, గాయపడ్డవాళ్ళ సంఖ్య, పిల్లల సంఖ్య తెలుపుతున్న మందకంపే వేడి వార్తలు వచ్చాయి.

"ఎదవ ముష్టి కొడుకులకే పెదవులకూడా ఎంతలేసి కొమ్ములొచ్చాయో!" అన్నాడు నా మిత్రుడు.

మరి కొంతకాలం గడిచింది. ఫలాని ఊళ్లో పోలీసులు నెలకొల్పిన శాంతిభద్రతలే గాలికి పడిపోయాయో తెలీదు. మళ్లీ అశాంతి ప్రబలింది. పోలీసులు ప్రజను చెదరగొట్టారు. దొరికిన వాళ్ళందర్నీ చావగొట్టి చూశారు. అర్ధరాత్రి వేళ రైతుల ఇళ్ళలో జొరబడి దొంగతనాలుచేసి చూశారు. కొంపలకి నిప్పంటించి చూశారు. శాంతి భద్రతలు తిరిగి రానేలేదు.

ఫలాని ఊరి రైతులు మళ్లీ అల్లరి ప్రారంభించారని, ఈ సారి పాతికమంది పోలీసులు చచ్చారని వార్త వచ్చింది.

"రైతుల్ని లాభంలేదు." వాళ్ళకు న్యాయం చెయ్యాలసిందే, అన్నాడు నా అమూల్య మిత్రుడు.

# మాయపొర

★

"ఇంకా ఏమోననుకున్నా, ఆ రాధాకృష్ణమూర్తి శాస్త్రిగా నాపేరకం."—

"వాళ్ళ భార్యమీద, ఇంకోడు కనకన్న బాగా పాడితే సహించలేడు."....

"ఎట్లా తెలుసా? అడిగి తెలుసుకో—చాలా ఏమిటి? ఈ రెండు నెల్లలోనూ ఒకసారి మాట వరసకైనా నన్ను పాడమని అడగలేదు. తన మాదిరిగా ఖంగ్మా పైగల్లు రాకపోవచ్చుగాక, అంతో ఇంతో పాడతాను గద!—

"లేక, నా పాట విని తనపెళ్లాం మోహిస్తుందని భయమో!....నాకు తెలియనుకున్నావా? వాళ్ల అనుమానం మనిషి."

"ఈ రెండు నెల్లనుంచి నేను రోజూ వెళ్ళి చూస్తూనే ఉన్నాగా నాటకమంతా!"....

"పనిపిగాళ్ళు యాదాము.... రోజూ నేను బయల్దేర తీసేదాకా కాఫీహోటలుకు వెళ్ళడు. అప్పుడైనా ఏదో వంక చెబుతాడు. పదిన్నర అయింది, భోజనంవేళ అయింది, ఇప్పుడేం కాఫీహోటలంటాడు. రావలిస్తే కాఫీ ఇంట్లో పెట్టిస్తానంటాడు, తీరా వచ్చినాక మిహామోచానికి పిల్ల తను తీసుకుని తప్పిస్తాడు—ఏడుస్తూనూ." అన్నాడు నా మిత్రుడు."

"కాఫీ హోటలుకు పిలుచుకుపోయేవాడు తప్పించుకోక తప్పుతుందా? ఏడుస్తూ అయినా ఇచ్చుకోవలసిందే." అన్నా.

నా మిత్రుడు నాకేసి కొంచెం వింతగా చూసి ఏదో అనబోయి నోరు తెరిచి మళ్ళీ మూశాడు.

"రెండునెల్లనించీ రోజూ ఇదే వరసా?" అని అడిగా.

రెండు నెల్లనించి రోజూ ఇదే వరస!" అన్నాడు. నా అమూల్య మిత్రుడు.

# దేవుడున్నాడు

★

నా మిత్రుడికి భగవంతుడిలో విశ్వాసం జాస్తి. ఎందుచేతనంటే భగవంతుడు నా మిత్రుణ్ణి కని పెట్టుకునే ఉన్నారు.

పృథ్విలో ఇతర మానవమాత్రులు తను అని చేసినవల్ల కష్టాలపాలవుతారు. మోసంవల్ల పైకి వస్తూంటారు. నా మిత్రుడి విషయంలో అట్లా కాదు—అతను స్వార్థకాలపు సుహృత్తుల సంపాదించాడు; అతనికి కష్టాలు కలిగినప్పుడల్లా అది భగవంతుడి పరీక్ష. సుఖాలు కలిగినప్పుడల్లా భగవంతుడి అనుగ్రహం.

బ్రహ్మాండంలో భగవంతుడు కనిపెట్టి ఉండవలసినదంతా ఉంది, సూర్యచంద్రులున్నారు, నక్షత్రాలున్నై, అండాండాలున్నై. పిండాండాలున్నై, కాని వీటన్నిటిని ఒక ఎత్తుగానూ నా మిత్రుణ్ణి ఒక ఎత్తుగానూ చూస్తాడు భగవంతుడు.

గ్రహాలుకూడా నా మిత్రుణ్ణి కనిపెట్టే ఉన్నై.

తెలివితక్కువ నా మిత్రుడి. ఆ పని ఎందుకు చేశావు, ఈ పని ఎందుకు చేశావు అని తప్పు పడతారు. పిచ్చివాళ్లు! గ్రహాలు అతనిచేత అలా పనులు చేయిస్తూ ఉంటై. నా మిత్రుడు నిమిత్త మాత్రుడు....

ఒకరోజు నా మిత్రుడి పర్సు కొట్టేసి ఎవరో రాసేశాడు. ముందరలో కస్యంతరంలో దొంగ వాడి బహుమతికం కలిగింది నా మిత్రుడికి.

"మాతాపితాయ్, ఎంత పని జరిగిందో! పొద్దున్నే లేచి ఎవరి మొహం చూశానో. నా పర్సు కొట్టేశారు." అన్నాడు నా మిత్రుడు.

పొద్దున్నే కనిపించే మొహాలుకూడా నా మిత్రుణ్ణి కనిపెట్టి ఉంటయ్యన్నమాట.

"నువ్వన్నట్లు భగవంతుడున్నాడోయ్. ఈ మాట నిన్ను నమ్మిస్తాయి. ఆ దొంగవాణ్ణి కని పెట్టి ఉన్నాడు విచారించకు," అన్నాను నా అమూల్య మిత్రుడితో.